క్లుప్తంగా

14న జాతీయ లోక్ అదాలత్

మిర్యాలగూడ టౌన్ : స్థానిక కోర్టు ఆవరణలో ఈనెల 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ పిల్లి లోకేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ పడదగిన కేసులు రాజీమార్గం ద్వారా పపరిష్కరించుకోవాలని కోరారు.

ఆలయ హుండీ లెక్కింపు

మిర్యాలగూడ : దామరచర్ల మండలం వాడపల్లిలోగల శ్రీమీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు సోమవారం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ కొండూటి సిద్ధయ్య తెలిపారు. హుండీ లెక్కింపు ద్వారా ఆలయానికి రూ.5,79,683 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు నిఖిల్, ఈఓ బి.జ్యోతి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతలు పూడ్చివేత


గుంతలు పూడ్చుతున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు నుంచి నడికూడ వరకు గల రహదారి గుంతలమయంగా మారి వాహనాలు ఈ మార్గంలో ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. నడికూడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న లయన్స్ క్లబ్ గెలాక్సీ అధ్యక్షుడు మారెడ్డి వెంకట్‌రెడ్డి తన సభ్యులతో కలిసి రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను మట్టితో పూడ్చారు. ఈ కార్యక్రమంలో టీచర్లు మరెడ్డి, రమాదేవి, శోబాదేవి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

వేములపల్లి(మాడుగులపల్లి) : పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచ్‌లు చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాడుగులపల్లి మండల మాజీ సర్పంచ్‌లను పోలీసులు సోమవారం ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి, సైదులు, సింగం శివ, బుర్ర సైదులు, గంగాధర్ పాల్గొన్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

కొండమల్లేపల్లి : లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమక్షంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రమావత్ దేవోజీనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మెగావత్ సురేందర్‌నాయక్, మహిళా అధ్యక్షురాలిగా నేనావత్ దేవీలకు ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రునాయక్ నియామక పత్రాలు అందజేశారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షుడిగా రమావత్ లక్ష్మణ్‌రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముడావత్ జగ్రుబావోజీలతో పాటు మరికొన్ని మండల అధ్యక్షులు, నాయకులకు నియామక పత్రాలు అందజేశారు.

బొడ్రాయి, పోతురాజు విగ్రహాలు ధ్వంసం


కంపాలపల్లిలో ధ్వంసమైన బొడ్రాయి

త్రిపురారం : గ్రామంలో బొడ్రాయి, చెరువు కట్టపై పోతురాజు విగ్రహాలను గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఈ సంఘటన త్రిపురారం మండలంలోని కంపాలపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని దుండగులు బొడ్రా యి, పోతురాజు విగ్రహాలను ఎందుకు ధ్వంసం చేయాల్సి వచ్చింది, ఎవరైనా ఇతర గ్రామాల వ్యక్తులు ఇలాంటి పనులు చేయిస్తున్నారా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఓ షాపులో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా రాత్రి 12 గంటల సమయంలో బైక్‌పై ఇద్దరు వ్యక్తులు మాడుగులపల్లి మండలంలోని పూసలపాడు రోడ్డుపై వెళ్తున్నట్లు గమనించినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామస్తుల సమక్షంలో గ్రామ పెద్దలు తగిన నిర్ణయం తీసుకొని పోలీసులకు ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు పేర్కొన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని స్థాపించాలి

పెద్దవూర : అవినీతిరహిత సమాజం విద్యార్థులతో సాధ్యమని సామాజిక కార్యకర్త తగరం శ్రీను అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. స్వపరిపాలనలో సుపరిపాలన అందించటంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ హెచ్ఎస్ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

యాసంగి సాగుకు సన్నద్ధం

- నారుమడులు సిద్ధం చేస్తున్న రైతులు
- సమృద్ధిగా భూగర్భ, ఏఎమ్మార్పీ జలాలు
- ఆయకట్టులో పెరగనున్న సాగు విస్తీర్ణం


ఏఎమ్మార్పీ ఆయకట్టులో సిద్ధం చేస్తున్న నారుమడులు

గుర్రంపోడు : నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీటి లభ్యత, ఆయకట్టులో పెరిగిన భూగర్భజలాలతో యాసంగి సాగుకు రైతులు ఆశాజనంగా సన్నద్ధమవుతున్నారు. ఏఎమ్మార్పీ కాల్వలకు నిరంతరంగా నీటి విడుదల కొనసాగుతుండటంతో ఆయకట్టులో ఇప్పటికే నారు మడులు సిద్ధం చేస్తున్న రైతులు ముందుగానే వరి నాట్లు పూర్తి చేయాలని రైతులు భావిస్తున్నారు.

ఆశాజనకంగా రైతులు

గుర్రంపోడు, పీఏపల్లి, కనగల్ మండలాల పరిధిలోని ఏఎమ్మార్పీ డివిజన్ పరిధిలోనే లక్ష ఎకరాల ఆయకట్టు ఉండగా ఈ వానాకాలం సీజన్‌లో డివిజన్ పరిధిలో కాల్వల క్రింద 28 వేల ఎకరాల్లో వరిసాగు జరిగినట్లు అధికారుల అంచనా . గుర్రంపోడు మండల పరిధిలో 12000 ఎకరాల్లో వరిసాగు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. గత ఏడాది రెండు పంటలకు ఏఎమ్మార్పీ కాలువలకు నీటి విడుదల జరగడంతో వానాకాలం సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగగా అందుకు తగ్గట్లుగా దిగుబడులు కూడ ఈసారి ఆశాజనకంగా ఉండటంతో రైతులకు ఎంతో ఊరట కలిగించింది. పత్తి, వరి పంటలకు ఈసారి తెగుళ్ల బెడద అంతగా లేకపోవడంతో దిగుబడులు బాగా వచ్చాయి.

లేత నార్లు వేసుకునేలా..

గతంలో వానాకాలం పంట పూర్తయిన తర్వాత కాల్వలకు నీటి విడుదల నిలిపివేయడం, ఆ తర్వాత ఆలస్యంగా ఆరుతడికే నీరు ఇస్తున్నామని నీటి విడుదల చేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈసారి యాసంగి నీటి విడుదల షెడ్యూల్‌తో సంబంధం లేకుండా నీటి విడుదల జరుగుతుండటంతో రైతులు యాసంగిలో లేత నార్లు నాట్లు వేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆశిస్తున్నారు. ప్రస్తుతం పానగల్ ఉదయ సముద్రం నుంచి బ్రాహ్మణవెల్లెంలకు నీటిని తరలిస్తున్నందున ఈసారి నిరాటంకంగా నీటి విడుదల జరిగి ఎలాంటి వారబందీలు ఉండవని అధికారులు పేర్కొంటున్నారు.

16వేల ఎకరాల్లో సాగు అంచనా



యాసంగిలోనూ వరిసాగుకే రైతులు మొగ్గు చూపుతున్నారు. చెరువులు నిండి ఉండటం, కాలువలకు నీటి విడుదల జరుగుతుండటంతో వానాకాలం కంటె యాసంగిలోనే ఎక్కువ సాగు అయ్యే అవకాశం ఉంది. ఈసారి యాసంగిలో 16 వేల ఎకారాల్లో వరిసాగు జరుగుతుందని అంచనా. రైతులు యాసంగికి అనుకూలమైన వరి దొడ్డు రకాలైన కేఎస్ఎం, 1010, జేజేఎల్ సన్నరకం ఆర్ఎస్ఆర్ 15048 రకాలు సాగు చేసుకోవాలి.

– కంచర్ల మాధవరెడ్డి, ఏఓ

రుణమాఫీ చేయాలని రైతుల రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న రైతులు

గుర్రంపోడు : రైతులందరికీ ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో నల్ల గొండ- దేవరకొండ ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో సగం మందికి రుణమాఫీ కాలేదని, ముఖ్యమంత్రి స్వయంగా రుణమాఫీ సంపూర్ణంగా చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కుటుంబానికి రెండు లక్షల లోపు పంట రుణం మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అరకొరగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకోవడం శోచనీయమన్నారు. రెండు లక్షలకు పైగా పంట రుణం ఉన్న రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేయకపోతే ఈ నెలాఖరుకు ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వనమాల కామేశ్వర్, అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నర్సింహ్మ, రైతు నాయకులు లాలయ్య, మల్లయ్య, రాములు, ఆచారి, సత్తయ్య, శివయ్య, ముత్యాలు, రాములు, దుర్గయ్య, యాదయ్య తదిరులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని అశోక్‌నగర్ అయ్యప్పస్వామి దేవాలయం వద్ద ప్రముఖ వ్యాపారి గుడిపాటి నవీన్ ఆధ్వర్యంలో చేపట్టిన మహా అన్నదాన కార్యక్రమం సోమవారం 21వ రోజుకు చేరింది. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో అయ్యప్ప, ఆంజనేయ, శివ మాలధారులకు సేవలు అందించేందుకు పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి గుడిపాటి నవీన్, పాఠశాలల యాజమాన్యలు బొడ్డుపల్లి వరప్రసాద్, నిరంజన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్, నర్సింహ్మారెడ్డి, శ్యాంసుందర్, వెంకట్, సురేందర్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి


స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి

దేవరకొండ : ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత అన్నారు. సోమవారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలు దరిచేరవన్నారు. తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. అనంతరం పరిసరాల్లోని చెత్తా చెదారం తొలగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.ఎస్ హరీష్‌బాబు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పొట్ట చెన్నయ్య, న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, ఎండీ.షౌకత్అలీ, నెమ్మికంటి గౌరీ శంకర్, ఏ.జి.పి రమాశంకర్, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్, జగదీశ్వర్, రవికుమార్, వెంకటేష్, సాయి, ఆంజనేయులు పాల్గొన్నారు.

జానారెడ్డిని విమర్శించే అర్హత భగత్‌కు లేదు


మాట్లాడుతున్న రాజారమేష్ యాదవ్

హాలియా : మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డిని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కు లేదని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు ప్రస్తుత ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అవసరం లేదని తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని మాజీ ఎమ్మెల్యే భగత్‌కు సవాల్ విసిరారు. ఎమ్మెల్యేగా జయవీర్‌రెడ్డి గెలిచాక రూ.160 కోట్లతో సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగి అభివృద్ధి చేయబోతున్నారని, సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థులకు తన సొంత ఖర్చులతో రూ. 50లక్షలతో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహ, నాయకులు ముత్యాలు, హరిబాబు, కుమార్, శ్రీకాంత్, మహేష్, శేఖర్, నితిన్, పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి సన్మానం


ఉపాధ్యాయుడు కృష్ణయ్యను సన్మానిస్తున్న గ్రామస్తులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మండలం కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో 9ఏళ్లు పని చేసిన గోలి కృష్ణయ్య విద్యార్థులను ఉన్నతులగా తీర్చిదిద్దడంతో పాఠశాలకు చెందిన 50మంది విద్యార్థులు గురుకులంలో సీట్లు సంపాదించారు. దీంతో విద్యార్థులు తల్లిదండ్రులు స్వచ్ఛందంగా బదిలీపై వెళ్లి గోలి కృష్ణయ్యను గ్రామానికి పిలిచి గ్రామస్తులు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ బాలు నాయక్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో 9ఏళ్ల పాటు పని చేసిన గోలి కృష్ణయ్య విద్యార్థులను తనదైన శైలీలో విద్య బుద్ధులను నేర్పడంతో 50 మంది విద్యార్థులు గురుకులంలో ఒక్క పాఠశాలకు చెందిన వారే సీట్లు సాధించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసు, స్థానికులు అయోధ్య, భాస్కర్, వెంకటేశ్వర్లు, తల్లిదండ్రులు ఉన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ


పూజకు హాజరైన మాలధారులు, చిత్రంలో నారసింహుడి వేషధారణలో భక్తుడు


అభిషేకం చేస్తున్న అయ్యప్ప మాలధారులు

చింతపల్లి : మండల కేంద్రంలో సాయి సుమంగళి గార్డెన్స్‌లో ఆదివారం రాత్రి కేరళ రాష్ట్రానికి చెందిన సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో గోవిందు భారతమ్మ - నారయ్య కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమ 108 కలశము లతో అంగరంగ వైభావంగా భక్తిశ్రద్ధలతో నిర్వహహించారు. ఈ సందర్భంగా 18వ పాదం గురు స్వామి గోవిందు యాదగిరి ఆలపించిన భక్తిపాటలు, భజనలు భక్తులను అలరించాయి.

సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యం

వేములపల్లి : పేద ప్రజలకు సత్వరమే వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల వైద్యాధికారి సుచరిత అన్నారు. సోమవారం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 108 వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకుగాను ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలను రూ.10లక్షల వరకు పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మధు, ఈఎంటీ సైదులు, డ్రైవర్ సోమయ్య, మండల నాయకులు కృపయ్య, రవీందర్‌రెడ్డి, రావు ఎల్లారెడ్డి, వినోద్, కవిత, శైలజ పాల్గొన్నారు.


108 వాహనాన్ని ప్రారంభిస్తున్న వైద్యాధికారి

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు


మిర్యాలగూడ : కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


హాలియా : కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కొండమల్లేపల్లిలో..

మిర్యాలగూడ : ఏఐసీసీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ చిత్రపటానికి ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్‌రెడ్డి పాలాభిషేకం చేసి కేక కట్ చేసి మాట్లాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, చిలుకూరి బాలు, గాయం ఉపేందర్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, బసవయ్య గౌడ్, పైడిమర్రి నరసింహారావు, పగిడి రామలింగయ్య, మహబూబ్‌అలీ తదితరులు ఉన్నారు.

దామరచర్లలో. .

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగిడి జీడయ్యయాదవ్, అల్లం నాగరాజు, కొమ్ము దాసు, తాళ్లపల్లి విజయ్, రాయికింది చినకోటయ్య, బత్తిన వెంకటేశ్వర్లు, ఖాదర్, సద్దాం, చెన్నయ్య, చెన్నకేశవులు, గాలిబ్, సైదా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం అడవిదేవులపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, రామయ్య, శ్రీను, చిరంజీవి, హాము ఉన్నారు.

హాలియా : అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హాలియా పట్టణం లోని ప్రధాన సెంటర్‌లో ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేసి పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ గౌడ్, నాయకులు గౌనీ రాజా రమేష్ యాదవ్, ఆంజనేయులు, సైదులు మాదిగ, ప్రసాద్‌నాయక్, పాందునాయక్, మజహార్ మైనోద్దీన్, వెంకట్‌రెడ్డి, రమణయ్య, నాగిరెడ్డి, బాబుద్దీన్, బానుచందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, ముత్యాలు, రంజిత్, మల్లారెడ్డి, గోవర్ధన్, మస్తాన్‌రావు, ఆంజనేయులు, గౌస్, మహేష్, రాంరెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని ప్రధాన సెంటర్‌లలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం పేదలకు పండు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తా వద్ద కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి, నాయకులు కైసర్‌ఖాన్, యుగేందర్‌రెడ్డి, సైదులు, రవినాయక్, శ్రీరాములు, సురేష్, అంబేద్కర్, మంగ్యానాయక్, లాలునాయక్, సురేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి జన్మదిన కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పెరిక వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు చాంద్‌పాష, గోపిశెట్టి అంజనేయులు, కె. రవి, రాములు, అంబాజీ, మహబూబ్‌అలీ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంటు రమేష్ ఆధ్వర్యంలో జన్మదిన కేక్‌ను కట్ చేసి మహిళలు, పార్టీ కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు గిరి, నక్క లింగయ్య, రంగా, రవి, సైదులు, నాగరాజు, ఎల్లయ్య, సోమ య్య, రాధిక, మౌనిక, లక్ష్మి, సాలమ్మ, రావులమ్మ ఉన్నారు.

చందంపేట : మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జర్పుల బద్యానాయక్, కిన్నెర హరికృష్ణ, భరత్, గోసుల అనంతగిరి, వంశీ, మహాలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : ఏఐసీసీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు రావు ఎల్లారెడ్డి కేక్‌ను కట్ చేసి కార్యకర్తలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కృపయ్య, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, మధు, శ్రీను, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, గిరి ఉన్నారు.

మ్యాన్ హోల్ నిర్మించరూ..


హౌసింగ్‌బోర్డు మసీద్ సమీపంలో తవ్విన గుంత

మిర్యాలగూడ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డు ఎస్పీ ఫంక్షన్‌హాల్ మసీద్ మస్జిద్ సమీపంలో రోడ్డుపై మ్యాన్ హోల్ నిర్మించేందుకుగాను రెండు నెలల క్రితం పెద్ద గుంతను తవ్వారు. పెద్ద పైపులను ఏర్పాటు చేశారు. కాని మ్యాన్ హోల్ నిర్మించే విషయం మరిచారు. దీంతో ఆ రోడ్డుపై వెళ్లే వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. భారీ గుంత అతి సమీపంలోనే ఎస్పీ ఫంక్షన్‌హాల్ ఉండడంతో శుభకార్యాలకు వెళ్లే కారు తదితర వాహనాలపై వచ్చే ప్రజలు రాకపోకలు సాగించలేకపోతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్‌ను వివరణ కోసం ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

కొనసాగుతున్న సమగ్రశిక్షా ఉద్యోగుల రిలే దీక్ష


మిర్యాలగూడ : దామరచర్లలో రిలే దీక్ష చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు


హాలియా : దీక్షకు మద్దతు తెలుపుతున్న పీఆర్‌టీయూఎస్ నాయకులు


త్రిపురారంలో..


పెద్దవూరమాట్లాడుతున్న వీరారెడ్డి

అక్రమంగా నమోదైన ఓట్లను తొలగించాలి


సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

మిర్యాలగూడ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో అక్రమంగా నమోదైన ఓట్లను తొలగించాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్‌కు టీఎస్‌టీయూఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర నాయకులు నాగమణి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితా ముసాయిదాలో ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, డిగ్రీ కళాశాలల, సాంకేతిక విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఆ దరఖాస్తులను నిబంధనలకు విరుద్ధంగా అనుమతించి ఓటరు ఎన్‌రోల్ చేశారన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్యం ఇచ్చిన సర్వీస్ సర్టిఫికెట్‌ను డీఈఓ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సర్వీస్ సర్టిఫికెట్‌ను రీజినల్ జైన్ డైరెక్టర్, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల అధ్యాపకుల సర్వీస్ సర్టిఫికెట్లపై యూనివర్సిటీ రిజిస్టర్ కౌంటర్ సంతకం చేయాలన్నారు. ఓటర్ల దరఖాస్తులను పునః పరిశీలించి అర్హత లేని దరఖాస్తులను తిరస్కరించి వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, జయరాజు, సాజిద్ అలీ, రజియా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీసీ పొలిటికల్ జేఏసీ యూత్ అధ్యక్షుడిగా శివప్రసాద్

చందంపేట : బీసీ పొలిటికల్ జేఏసీ యూత్ అధ్యక్షుడిగా చందంపేట మండం పోలేపల్లి గ్రామానికి చెందిన పగిళ్ల శివ ప్రసాద్ నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి సతీష్‌గౌడ్ సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధన్‌రాజ్, రమేష్, వెంకటయ్య, సిద్దుగౌడ్, అనీల్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటనారాయణ మృతి బాధాకరం

చింతపల్లి : మండలం గొడుకొండ్ల (వీటీనగర్)కు చెంది చెందిన రాచమల్ల వెంకట నారాయణ మృతి బాధాకరం అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం వెంకట నారాయణ మృతి దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ శ్రీదేవిశ్రీనివాస్, పోచయ్య, జగన్ తదితరలు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

చందంపేట : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చందంపేట మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు సోమవారం చందంపేట ఎంపీడీఓ లక్ష్మికి పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, కిరణ్, సైదులు, అంజయ్య ఉన్నారు.

పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలి

హాలియా : ప్రభుత్వం పేదలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్లు అందించాలని ధర్మ సమాజ్ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు మామిడి రవి అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ ప్రజలకు విద్యా, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అందించాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గోవర్ధన్, వంశీ, శివశంకర్, లక్ష్మణ్, నాగరాజ్, రమేష్ తదితరులు ఉన్నారు.

సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

చింతపల్లి : నల్లగొండ జిల్లా కేంద్రంలో డిసెంబర్ 30న నిర్వహించనున్న సీపీఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు కోరారు. సోమవారం మండలంలోని హరిజనాపురం గ్రామంలో నిర్వహించిన సీపీఐ గ్రామశాఖ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది వేడుకలను నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటయ్య, అంజాలరావు, శేఖరాచారి, ఇద్దయ్య, పాల్గొన్నారు.